# 17

# సామెతలు: అభ్యాస సంబంధమైన జ్ఞాన గ్రంథము

**చదువవలసిన అధ్యాయాలు:** 1, 3, 5, 6, 8–25, 30, 31.

**శీర్షిక**

సామెతల గ్రంథం అనే పేరు మొదటి లైన్‌నుండి వస్తుంది. "సామెత" అనే మాటకు హెబ్రీ పదం *mashal*; దీనికి గ్రీకు సమం *paroimiai*. రెండును "పోలికను" సూచిస్తాయి. "చిన్న సారాంశంతో కూడిన భావ విదితమైన ప్రతిపాదన" సామెత అనేదాని నిర్వచనమై యుంది.

**పూర్వ చరిత్ర**

భక్తి జీవితానికి కీర్తనల గ్రంథం ఎట్టిదో, అభ్యాస సంబంధమైన జీవితానికి సామెతలు అట్టిది. కీర్తనలు దేవునివైపు హృదయాన్ని శ్రద్ధగలిగేలా చేస్తుంది; సామెతలు నరులయెడల ముఖాన్ని ప్రకాశవంతంగా చేస్తుంది.

సామెతలలో చెప్పబడిన ఉద్దేశం జ్ఞానాన్ని ఉపదేశించడం (1:1నుండి.). "పద్య గ్రంథంగా" ఉండడంతో పాటు, సామెతలు "జ్ఞాన సాహిత్యంగా" విభాగింపబడింది. "అభ్యాస సంబంధమైన తెలివిని" వర్తింపజేయడం జ్ఞానంగా నిర్వచింపబడింది; జ్ఞానము సామెతల్లో చేర్చబడి లోతునకు వెళ్లుతుంది. "దేవుడు విషయాన్ని చూచినట్టు చూడడానికి అది కొనిపోతుంది." "*యెహోవాయందు భయభక్తులు కలిగి యుండుటయే జ్ఞానమునకు మూలము*" (9:10; 1:7ను కూడ చూడు).

సామెతల ద్వారా ఈ గ్రంథమందు జ్ఞానము ఉపదేశించబడింది. ఎక్కువమంది జనులచే గుర్తింపబడిన *సాధారణమైన* సత్యమే సామెత. "తన పనిలో నిపుణతగలవానిని చూచితివా? ... వాడు రాజుల యెదుటనే నిలుచును" (22:29). అలాటి మనిషి విజయవంతంగా ఉంటాడనేది *సాధారణమైన* సత్యం, అది *సార్వత్రికమైనది* కాదనుకో. మహా మనస్సాక్షితో కూడిన శ్రద్ధ ఆర్థిక పరిస్థితులను కాదనవచ్చు. తక్కిన సంగతులన్నీ సమానంగా ఉండగా, వ్యాపారంలో ఒకని శ్రద్ధ లేనివానికంటె ఎక్కువ విజయాన్ని యివ్వవచ్చు. సామెత చెప్పేదానికంటె ఎక్కువ దానిచే చెప్పించవచ్చు.

కొన్ని సామెతలు ఏకంగా కూర్చబడ్డాయి. అయితే గ్రంథంలో ఎక్కువ భాగం అంశంనుండి అంశానికి వెళ్లుతుంది – చర్చనీయాంశాల్లో తక్కువ సంబంధముంటుంది. సామెతలు ఒక మంచి ఉపదేశ సాధనంగా ఉండేది ఎందుకంటె ఎక్కువమంది చదువలేరు. చేతిప్రతులు కొద్దిగా ఉండేయి. సామెతలను సులభంగా కంఠత చేసేవారు. యువకులకు నేర్పించడానికి ప్రత్యేకమైన ప్రయోజనకరంగా ఉంటుంది ("నా కుమారుడా" అనే మాటలను గమనించు 1:8, 10; 2:1; వగైరాలు).

సొలొమోను ఈ గ్రంథానికి ప్రధాన రచయిత (1:1; 10:1; 25:1). మధ్య ప్రాయంలో సొలొమోను ఈ గ్రంథాన్ని వ్రాసినట్టు యూదుల పారంపర్యం అంటుంది. తాను రచించిన 3000 సామెతల్లో (1 రాజులు 4:32), యివి భద్రపరచబడ్డాయి. ఆగొరుతోపాటు యితర రచయితలు కూడా దీనికి కాంట్రిబ్యూట్ చేశారు (30:1), రాజైన లెమూయేలు (31:1). బత్షెబ సొలొమోనుకు పెట్టుకున్న ముద్దు పేరు లెమూయేలు అని కొందరు తలంచారు. "హిజ్కియా సేవకులు" చివరిగా వీటిని ఎత్తి వ్రాసినట్టున్నారు (25:1).

**అవుట్‌లైన్**

కీర్తనలవలెనే సామెతలు అయిదు పుస్తకాలుగా ఏర్పాటు చేయబడింది:

I. "సొలొమోను సామెతలు" జ్ఞానాన్ని ఘనపరచడం (1–9).

II. "సొలొమోను సామెతలు" ఏలు అంశాల మీద (10–24).

III. ఆర్థికం మీద నొక్కి పలుకుతు హిజ్కియా సేకరణ (25–29).

IV. "ఆగొరు మాటలు," ప్రధానంగా ప్రకృతిపై (30).

V. "రాజైన లెమూయేలు మాటలు," తన తల్లికి సంబంధించి (31).

సాధారణంగా ఈ గ్రంథం అంశాలవారిగా చదువబడుతుంది. ఇక్కడ కొన్ని అభ్యాస సంబంధమైన అంశాలు:

1. పని (6:6–11; 14:23; 18:9; 19:24; 22:13, 29; 24:30–34).
2. యథార్థత (11:1, 3; 16:11; 20:17).
3. ఆశానిగ్రహం (14:17, 29; 15:18; 16:32; 19:11; 25:28).
4. త్రాగుడు, త్రాగుడు (20:1; 23:20, 21, 29–32; 31:4–7).
5. నాలుక (10:18, 19; 11:13; 12:22, 25; 13:3; 15:23; 18:21; 25:11).

6. అలుక (9:13; 19:13; 21:9, 19; 25:24; 27:15).
7. భార్యగా, తల్లిగా (5:18-20; 11:16, 22; 12:14; 14:1; 18:22; 19:14; 31:10-31).
8. పిల్లల క్రమశిక్షణ (13:24; 19:18; 22:15; 23:13, 14; 29:15, 17).

**సామెతలనుండి పాఠాలు**

కీర్తనల గ్రంథమువలె, సామెతలు సార్వత్రికమైన వర్తింపు ఉంటుంది. ఈ గ్రంథంలో కొంచెం ప్రత్యేకించి యూదులదే. ఇశ్రాయేలు అనే పేరు యిందులో కన్పించదు. మరియు పండుగల ప్రస్తావనయే లేదు. ఇందులో కన్పించే సత్యాలు సొలొమోను దినాల్లోవలెనే యింకను సాధారణంగా సత్యమైయుంటాయి.

"యవ్వనుడు విజయం పొందడానికి శ్రేష్ఠమైన గ్రంథమని" ఈ గ్రంథం పిలువ బడింది. అయితే అది లోకం నిర్వచించేలాటి విజయం కానక్కరలేదు. *దేవునియందలి భయభక్తులను* ఆధారం చేసికొన్న జీవిత విధానాన్ని గూర్చి సామెతలు తెలుపుతుంది. "యెహోవాయందలి భయము" అనేది గ్రంథం యొక్క ప్రధానమైన పద ప్రయోగమైయుంది (1:7, 29; 2:5; 8:13; 9:10; 10:27; 14:26, 27; 15:16, 33; 16:6; 19:23; 22:4; 23:17; 31:30). పద్య కావ్యం జ్ఞాన సాహిత్యం యొక్క రచనలన్నిటివలెనే! "యెహోవాయందలి భయము" దేవుని పట్ల సమస్తము ఏలువానిగా గుర్తిస్తుంది. పరిపూర్ణమైన ప్రేమ శిక్షింపబడతామనే భయమునుండి విడిపిస్తుంది (1 యోహాను 4:18), అయితే అది "దేవునియందలి భయాన్ని" పారద్రోలకూడదు (మత్తయి 10:28; అపొస్తలుల కార్యములు 10:35; 2 కొరింథీయులకు 7:1; హెబ్రీయులకు 12:28; ప్రకటన 11:18; వగైరాలు).

ప్రభువువారి అభ్యాస సంబంధమైన ఉపదేశం తరచుగా సామెతల గ్రంథం యొక్క ఉపదేశాన్ని ప్రతిధ్వనించింది. ఆయన తరచు ఉపమానాలతో బోధించారు. ("సామెతకును" "ఉపమానానికిని" ఆదిమ హెబ్రీ గ్రీకు భాషల్లో ఏ వ్యత్యాసము చేయలేదు; రెండును పోలికలతోనే ఉపదేశించాయి.)

---

## అలక్ష్యం చేయబడిన తోట (సామెతలు 24:30-34)

మనం ఊహించగల దాదాపు ప్రతి అంశం మీద అభ్యాస సంబంధమైన సలహాలతో సామెతల గ్రంథం నింపబడింది. శ్రద్ధ, కష్టించి పని చేయడం అనేవాటి ప్రాముఖ్యాన్ని ఒక అంశం నొక్కి చెప్పింది. సోమరితనం తీక్షణంగా ఖండింపబడింది (6:6-11; 20:4; 22:13; 26:14). దీనిపై ప్రధానమైన లేఖన భాగం 24:30-32: "సోమరివాని చేను నేను దాటి రాగా తెలివిలేనివాని ద్రాక్షతోట నేను దాటిరాగా ఇదిగో దానియందంతట ముండ్ల తుప్పలు బలిసియుండెను. దూలగొండ్లు దాని కప్పియుండెను దాని రాతిగోడ పడియుండెను. నేను దాని చూచి యోచన చేసికొంటిని దాని కనిపెట్టి బుద్ధి తెచ్చుకొంటిని." అశ్రద్ధ చేయబడిన చేను అనే కథ మనకందరికి పాఠాలు నేర్పిస్తుంది.[1]

I. అద్భుతమైన లోనణిగియున్న శక్తి:

A. ఆ మనిషి ఆశాభంగం చెందాడు కాని ఈ హేతువులనుబట్టి కాదు:

1. పని చేయడానికి అతనికి (తోట) చేను లేనందున. (దేవుడు మనకు తరుణం యివ్వనందున మనం తప్పిపోవడం లేదు.)
2. నేల మంచిది కానందున. దూలగొండ్లను మొలిపించు నేల పువ్వులను పండ్లను ఫలింపజేయగలదు. (మంచికి గాని చెడుకుగాని మనవద్ద దాగిన శక్తి ఉంది.)
3. వర్షమును సూర్య రశ్మిని పంపడంలో దేవుడు తప్పిపోయినందున కాదు. మంచి చెట్లకు ఎలాగో ఆలాగే (కలుపు) దూలగొండ్లకును వర్షము సూర్య రశ్మి అవసరం. (దేవుడు మనలను తప్పిపోజేయడు మనకు మనమే తప్పిపోతాం.)
4. ఆయన జంతువులను రాకుండ చేయనందున కాదు. జంతువులను దూరంగా ఉంచడానికి ఆయన రాతి కంచెను వేశాడు, కాని దాన్ని పడిపోనిచ్చాడు. (సమాజాన్ని, తల్లిదండ్రులను, లేక సంఘాన్ని మనం నిందించలేం. మనం ఏమైయుండాలో అలా ఉండకపోతే, మనలను మనమే నిందించుకోవాలి.)

B. తాను చేయలేనందున కాదు, కాని చేయనందున తప్పిపోయాడు. లోనణగియున్న శక్తి అతనిలో ఉంది!

II. అవమానకరమైన అశ్రద్ధ.

A. ఆ మనిషి వద్ద మహత్తరమైన లోనణగియున్న శక్తి ఉంది, కాని అతడు ఆ శక్తిని అలక్ష్యం చేశాడు. తత్ ఫలితంగా:

1. అతడు పంట వేయలేదు; జీవితానికి అనుకూలమైన దేనిని చేయలేదు.
2. అతడు దేనినో పెంచాడు – ముండ్ల తుప్పలు; దూలగొండ్లు; అతడు యితరుల జీవితానికి కష్టతరం చేశాడు.
3. అతడు తన ఆత్మను పోగొట్టుకున్నాడు, అతడు "బుద్ధిలేనివాడైయ్యాడు."

B. మన లోనణగియున్న శక్తి విషయమేమి? దాన్ని మనం నిర్లక్ష్యం చేశామా? మనకు "బుద్ధి లేకుండా పోయిందా"?

1. విరి విరామం లేకుండ పని చేయమని, అవకాశాలను సద్వినియోగం చేసికోమని లోనణగియున్న మన శక్తిని పెంపార చేయుమని దేవుడు ఎదురు చూస్తాడు (ప్రసంగి 9:10; మత్తయి 24:46; లూకా 2:49; యోహాను 9:4; గలతీయులకు 5:6; 6:9; ఎఫెసీయులకు 4:28; కొలొస్సయులకు 3:23;

2 థెస్సలొనీకయులకు 3:10; 1 తిమోతి 6:18).

2. మనం అశ్రద్ధ చేసినందున మనం దేవునికి లోబడడంలో తప్పిపోయాం (హెబ్రీయులకు 2:3; 1 తిమోతి 4:14).
   - ఎ. మనం ఏమి చేయాలో దాన్ని చేయకుండ, మనం ఏమైయుండాలో అలా కాకుండ మన నిర్లక్ష్యం పని చేస్తుంది.
   - బి. అలక్ష్యం యితరులను తీవ్రంగా బాధిస్తుంది.
   - సి. కడకు, అశ్రద్ధ మన ఆత్మలను నశింపజేస్తుంది.

III. భయంకరమైన ఫలితం.

A. సోమరితనం, అశ్రద్ధనుబట్టి, ఆ మనుష్యుడు జీవితంలో ఓడిపోయాడు.

B. మనమందరం విజయం సాధించాలనుకుంటాం. కాని సగం వెల చెల్లించే కౌంటర్‌లో కాదు. దానికి మంచి ప్రయాస కావాలి. తాము తప్పిపోవాలని తీర్మానించుకున్నందున గాని లేక తప్పిపోవాలని కోరుకున్నందున గాని అనేకులు విఫలులవ్వడం లేదు, గాని *అశ్రద్ధవలన.* విజయం కొరకు పని చేసికొనే దానికంటే తక్కువ లేక ఏమీ లేకుండ కూర్చుండడం తేలికయే.

1. యంత్రాన్ని కొంచెం అశ్రద్ధ చేస్తే, అది పాడైపోతుంది.
2. వివాహాన్ని అశ్రద్ధ చేస్తే, అది కూలిపోతుంది.
3. బిడ్డను అశ్రద్ధ చేస్తే, వాడు హృదయం పరితాపకరంగా చేస్తాడు (29:15).

ముగింపు

మనం మన ఆత్మలను అశ్రద్ధ చేశామా?

---

సూచన

[1]Clovis G. Chappell, *The Village Tragedy and Other Sermons* (New York: Abingdon Press, 1925), 158-68; George W. Bailey, “The Neglected Garden” *The Preacher’s Periodical 3* (August 1982): 15నుండి సేకరింపబడింది.